TELTEL/12233

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 33 మంగళవారం, నవంబర్ 26 2024, పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

# సంభాల్ కాల్పులపై అత్యంత దురదృష్టకరం

**- రాష్ట్ర ప్రభుత్వం వైఖరిపై స్పందించిన రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ,25 :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంభాల్ కాల్పుల ఘటనపై సోమవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. సంభాల్ కాల్పుల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత తొందరపాటు వైఖరి అత్యంత దురదృష్టకరమని అన్నారు. హింస , కాల్పుల్లో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతి అని రాహుల్ అన్నారు. “అన్ని పార్టీల మాట

వివరాలు 2లో




## కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం

**కులగణనకు చట్టబద్ధత ఉందా..? : ఎమ్మెల్సీ కవిత**

# స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి

- అదానీ డబ్బులు తీసుకోరాదని నిర్ణయం
- ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెళుతూనే ఉంటాం
- కెటిఆర్ జైలుకెళ్లడానికి తహతహలాడుతున్నారని ఎద్దేవా
- విమర్శల నేపథ్యంలో సిఎం రేవంత్ ప్రకటన



**హైదరాబాద్,నవంబర్ 25 :** అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అయితే ఆదానీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో

వివరాలు 2లో

# ప్రపంచ వ్యాప్తంగా దీక్షా దివస్



**హైదరాబాద్,నవంబర్ 25 :** ప్రపంచ వ్యాప్తంగా దీక్షా దివస్ నిర్వహిస్తామని ఎన్నారై కో ఆర్డినేటర్ మహేష్ బిగాల అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 29 నవంబర్, 2009న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే అన్నారు. తెలంగాణ ఉద్యమ గతిని దీక్షా దివస్ మార్చేసింది. తెలంగాణ సమాజం యావత్తు కేసీఆర్ వెంట నిలవడంతో..కేంద్రం మెడలు వంచి చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దీక్షా దివస్ స్ఫూర్తిని, అమరుల త్యాగాలని, జ్ఞాపకాలను, పోరాటాలను గుర్తించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ ఆదేశాల మేరకు ప్రపంచ దేశాలలో దీక్ష దివస్‌ని జరపాలని మహేష్ బిగాల పిలుపునిచ్చారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

- మహారాష్ట్రలో తగిన బుద్ధి చెప్పారు
- రాళ్లలో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు
- బీఆర్ఎస్ మీదే కేసులా... కాంగ్రెస్ మీద కేసులుండవా.?
- మహబూబాబాద్ మహాధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం



**మహబూబాబాద్,నవంబర్ 25 :** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో

వివరాలు 2లో

# రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

ొరూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటొసంస్థ రాకతో వెయ్యి ఉద్యోగాలు లభించే అవకాశరొఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడొప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి




# హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాక్



**హైదరాబాద్,నవంబర్ 25 :** జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. హౌసింగ్ సొసైటీలకు కేటాయించిన భూ కేటాయింపులను రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్న లిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వాలు బుక్ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని సుప్రీకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై దేశ అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించింది. కాగా, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇండ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి అందించారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హౌసింగ్ సొసైటీలు పొందిన భూముల విషయమై సందిగ్ధం నెలకొన్నది.

# ప్రజల సమస్యలు ఎజెండా చర్చించాలి

- కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం
- మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి
- రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు
- సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినత్సవం
- పార్లమెంట్ సమావేశాల నేపత్యంలో ప్రధాని మోడీ



## మహారాష్ట్ర పీసీసీ చీఫ్ నానా పటోల్ రాజీనామా



**ముంబై,నవంబర్ 25 :** ఇటీవలే జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర కాంగ్రెస్‌లో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. మహారాష్ట్ర పీసీసీ చీఫ్ నానా పటోల్ తన పదవికి రాజీనామా చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు.రాజీనామా పత్రాన్ని హైకమాండ్‌కు పంపారు. కాగా శని వారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 288 స్థానాలకు గానూ ఏకంగా.. 233 స్థానాల్లో జయభేరి మోగించింది. ప్రతి పక్ష మహావికాస్ అఘాడీ కూటమి కేవలం 51 చోట్ల మాత్రమే విజ యం సాధించింది. ఇక కూటమిలో భాగంగా 101 స్థానా ల్లో పోటీ చేసిన కాంగ్రెస్ కేవలం 16 స్థానాల్లో మాత్రమే గెలుపొం దింది. 2021లో నానా పటోల్ మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్య క్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ 17 స్థానా ల్లో పోటీ చేసి ఏకంగా 13 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే.

## సంభాల్ కాల్పులపై అత్యంత దురదృష్టకరం

(మొదటి పేజీ తరువాయి)

వినకుండా పరిపాలన యొక్క అసంబద్ధమైన చర్య పరిస్థితిని మరింత దిగజార్చింది. ఈ ఘటనచాలా మంది మరణానికి దారితీసింది. దీనికి బిజెపి ప్రభుత్వమే ప్రత్యక్ష బాధ్యత వహిస్తుంది" అని రాహుల్ గాంధీ అన్నారు. తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కాంగ్రెస్ నేత కోరారు. హిందూ-ముస్లిం వర్గాల మధ్య చీలికలు, వివక్ష సృష్టించేందుకు బీజేపీ అధికారాన్ని వినియోగించుకోవడం రాష్ట్రానికి గానీ, దేశానికి గానీ ప్రయోజనం కలిగించదని, వీలైనంత త్వరగా ఈ విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేయాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నాను. "శాంతి మరియు పరస్పర సామరస్యాన్ని కాపాడుకోవడమే నా విజ్ఞప్తి. భారతదేశం ఐక్యత మరియు రాజ్యాంగం యొక్క మార్గంలో ముందుకు సాగేలా చూసేందుకు మనమందరం కలిసి చేరాలి, మతతత్వం మరియు ద్వేషం కాదు " అన్నారాయన. ఆదివారం సంభాల్‌లో జామా మసీదు సర్వేను వ్యతిరేకిస్తున్న ఆందోళనకారులు భద్రతా బలగాలతో ఘర్షణకు దిగిన హింసాత్మక ఘర్షణల నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ సంఘటనలో నలుగురు మృతి చెందారు మరియు 20 మంది పోలీసు సిబ్బందితో సహా అనేక మంది గాయపడ్డారు, నిరసనకారులు వాహనాలను తగులబెట్టారు మరియు పోలీసులపై రాళ్ళు విసిరారు. వారు టియర్ గ్యాస్ మరియు లాఠీ ఛార్జీలతో ప్రతిస్పందించారు. మసీదు గతంలో దేవాలయంగా ఉందని ఆరోపిస్తూ సీనియర్ న్యాయవాది విష్ణు శంకర్ జైన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వే ప్రారంభమైంది.

## కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం

**కులగణనకు చట్టబద్ధత ఉందా..? : ఎమ్మెల్సీ కవిత**



**హైదరాబాద్,నవంబర్ 25 :** కులగణనకు చట్టబద్ధత ఉందో లేదో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి డెడికేటెడ్ కులగణన కమిషన్‌కు 35 పేజీలతో తెలంగాణ జాగృతి ఆధ్యర్యంలో చేపట్టిన సమగ్ర నివేదికను కమిషన్ చైర్మన్ వెంకటేశ్వ రరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం బీసీలకు ఎంతో న్యాయం చేసిందన్నారు. కులగణకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. కులగణన చేపట్టబోమని బీజేపీ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ ద్వంద వైఖరిని బీసీలు ఖండించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఎన్నో హామీలు ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## నిజామాబాద్ జిల్లాలో దారుణం

**నిజామాబాద్, నవంబర్ 25 :** నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. తండ్రి, కూతురు చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్‌లోని ఇంద్రాపూర్‌కు చెందిన రఘుపతి ఏడాదిన్నర కూతురు నేహ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నది. కూతురు అనారోగ్యంతో మనస్థాపం చెందిన రఘుపతి నిజామాబాద్ శివారులోని న్యాల్క్ మాసాని చెరువులో కూతురితో కలిసి చెరు వులో దూకాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచాం మిచ్చారు.

# ప్రజల సమస్యలు ఎజెండా చర్చించాలి

**కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం**

**మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి**

**రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు**

**సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినత్సవం**

**పార్లమెంట్ సమావేశాల నేపత్యంలో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ,నవంబర్ 25:** ప్రజలతో తిరస్కరణకు గురైన వారు పార్లమెంట్‌ను నియత్రించే పనిలో ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలపై చర్చకు అంతా సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం అందుకు సంసిద్దంగా ఉందన్నారు. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు.ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం అని అన్నారు. పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగు పెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం అని మోదీ మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు. ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దానినుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నానని మోదీ అన్నారు. దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించడానికి రేపు అందరూ రాజ్యాంగ పరిషత్‌లో కలిసి రావాలని ప్రధాని కోరారు.మహారాష్ట్ర, యూపీలో బంపర్ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేందుకు ప్రయత్నిస్తుంది. గత సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ నిబంధనల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు ఇందులో ఉన్నాయి. కానీ వాటిని పాస్ చేయలేకపోయారు. వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ ఆమోదం పొందిన ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. అనేక ముఖ్యమైన బిల్లులపై కాంగ్రెస్‌తో సహా పలు ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు గందరగోళంగా మారే ఛాన్స్ ఉంది.

# స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి

(మొదటి పేజీ తరువాయి)

వందకోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరఫున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతు న్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు.అయితే తాను 28 సార్లు ఢిల్లీ వెళ్లానని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడానికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు. అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది. అంబానీ, అదానీ, టాటా.. ఎవరికైనా తెలంగాణలో వ్యాపారం చేసుకొనే హక్కు ఉంది. గొప్ప సంకల్పంతో లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించే లక్ష్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన ఈ వర్సిటీ వివాదాలకు లోను కావడం మంత్రివర్గ సహచరులకు, నాకు, ప్రభుత్వానికి ఇష్టంలేదు. అదానీ గ్రూప్ స్కిల్స్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారు. సీఎస్ఆర్ కింద స్కిల్స్ వర్సిటీకి అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని కోరుతూ ఆ గ్రూప్‌నకు లేఖ పంపాం. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగొద్దు. తెలంగాణ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు' అని సీఎం అన్నారు.


# సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

(మొదటి పేజీ తరువాయి)

ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఎల్ఓసీ అందించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్




VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

**బడా ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్** పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిది అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ ప్రాంతానికి చెందిన నాయిని సంపత్ గౌడ్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. వైద్య చికిత్స కోసం సహాయం కోరడంతో మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ గారి దృష్టికి తీసుకెళ్లడంలో తాను ముఖ్యమంత్రి సహాయనిది నుండి 2,40,000/- వేల రూపాయల ఎల్ఓసీ నీ ఇప్పించారు. ఆ పత్రాన్ని ఈరోజు శ్రీకాంత్ యాదవ్ వారి కుటుంబసభ్యులు సంతోష్ గౌడ్ కి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమం అందచేయాలనేది వారి లక్ష్యమని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాట్లా శ్రీనివాస్, భాస్కర్ ,యువజన నాయకులు సాయి కృష్ణ (మిట్టు ), హరీష్ రెడ్డి, బొడ్డు నవీన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

- రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు
- సంస్థ రాకతో వెయ్యి ఉద్యోగాలు లభించే అవకాశం
- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి
- ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి




**హైదరాబాద్,నవంబర్ 25 :** తెలంగాణలో మరో కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది. పెట్టుబడులతో పాటు మరో వెయ్యి మందికి ఉపాధి కలగనుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినియమ వస్తువులు, విడి భాగాలు అందించే అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చ నట్లు మంత్రి తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినిమయ వస్తువులు, విడిభాగాలు అందించే 'అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. సోమవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. అంబర్- రెసోజెట్ సంస్థకు ప్రభుత్వ పరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సంస్థ దేశంలోని పలు కంపెనీల కోసం రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్ల లాంటి పలు పరికరాలకు ఉత్పత్తి చేసి అందిస్తోందని ఆయన తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పుతుందని శ్రీధర్ బాబు చెప్పారు. దీని వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పిసిబి) ల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలతో పాటు, బస్సులు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండిషనర్ల తయారీలో అంబర్ ఎంటర్ ప్రైజెస్ కు మంచి పేరుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న అంబర్ తాజాగా హైదరాబాద్ ను గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు అభినందనలు తెలిపారు.

# కనుల పండుగగా శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమం

**టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర నాగారం**
స్వామి యే శరణం అయ్యప్పా..శరణం శరణం అయ్యప్పా..స్వామి శరణం అయ్యప్పా అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఘనపురం కృష్ణ రెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపాలిటీ ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో శ్రీ అయ్యప్పస్వామి 18 వ మహాపడి పూజ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది గురుస్వాముల నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్, కౌన్సిలర్ హరిబాబు, పాండాల యాదగిరి గౌడ్,కాంగ్రెస్ నాయకులుబంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

### జవహర్ నగర్ లో జట్టింగ్ మిషన్ ప్రారంభించిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, కమిషనర్ ప్రవీణ్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేయర్ దొంత గాని శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జట్టింగ్ మిషన్ ప్రారంభం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జవహర్ నగర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక కార్యక్రమాలు చేస్తూ జట్టింగ్ మిషన్ వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు మునిసిపల్ మేనేజర్ నగేష్ బాబు, మునిసిపల్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ఏపిఎం కోమలాదేవి ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు.....





**మన ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం.** ఏర్పేడు మండలం.లో లింగ.... వివక్షత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఈనెల 23. 11.2024 నుండి. 23.11.2024 వరకు మహిళలపై బాలికలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార భాగంలో మహిళలందరికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏపిఎం కోమలాదేవి మాట్లాడుతూ కూతురైన కొడుకైన మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని అలా తల్లిదండ్రులు పెంచాలని బాల్య వివాహాలు అరికట్టాలని మత్తు పదార్థాలకు యువత సమాజంలో దూరంగా ఉండాలని సమాజాన్ని కాపాడుకోవడం మహిళల పట్ల పురుషుల పట్ల చాలా ముఖ్య బాధ్యతని ఆమె తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా విలువలతో కూడిన జీవితాన్ని కలిగి ఉండాలని ఆమె ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భార్గవి.ఏర్పేడు పోలీసు వారు. ఏపీఎం కొమలాదేవి. ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది వెలుగు ఆఫీస్ సిబ్బంది.భారీగా పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# రేణిగుంట డిఎస్పి సమక్షంలో......
## -లారీ అసోసియేషన్ వారికి సూచనలు......




**మనప్రజాప్రతినిధి//రేణిగుంట** రేణిగుంట డిఎస్పి సిఐ ఎస్ఐ ఈరోజు రేణిగుంట నందు ఉన్న లారీ అసోసియేషన్. ట్రాన్స్పోర్ట్ .ఓనర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి వాళ్లకి క్లియర్ గా రోడ్డుకి ఇరువైపులా పార్కింగ్ చేయకూడదని .1. ఓల్డ్ చెక్ పోస్ట్ నుంచి జ్యోతి నగర్ వైపు.2. రమణ విలాస్ సర్కిల్ నుంచి రామకృష్ణాపురం సర్కిల్ వరకు .3. రమణ విలాస్




సర్కిల్ నుంచి ఏర్పేడు వైపు వయా గురవరాజు పల్లి రోడ్డు కు పార్కింగ్ చేయకూడదని అనాథరేజ్ గా వెహికల్స్ ఎక్కడంటే అక్కడ పార్కు చేయకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని వాళ్ళకి క్లియర్గా ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వడమైనది . అలాగే వాళ్ళ ట్రాన్స్పోర్ట్ అండ్ అసోసియేషన్ వాళ్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటూ రోడ్డుకి కవరేటట్టుగా మరియు డ్రైవర్స్ కి ట్రాఫిక్ రూల్స్ పై సూచనలు ఇస్తూ మరియు మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదంటూ ఇంకా అనేక అంశాలపై అవగాహన కల్పిస్తూ రేణిగుంట డిఎస్పి సిఐ ఎస్ఐ వాళ్లకు క్లియర్గా సూచనలు ఇవ్వడం అయినది

# కరీంనగర్ పాదయాత్రకు వేలాదిగా తరలిరావాలి

**– ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య**




**ప్రజా ప్రతినిధి/ వలిగొండ:** ఈనెల 27,28వ తేదీలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ నుండి వేములవాడ వరకు నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాద యాత్రలో తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమకారులు వేలాదిగా తరలివచ్చి ఉద్యమకారుల ఐక్యతను చాటాలని ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని, తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపులో భాగంగా విజయ సంకల్ప మహా పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ సంస్కృతి సారధిలో1000 ఉద్యోగాలు కల్పించాలని, ప్రభుత్వం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని,తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి 25 వేల రూపాయల పెన్షన్ అందించాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఉద్యమ వృద్ధ కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్ నుండి వేములవాడ వరకు జరిగే మహాపాదయాత్రను విజయవంతం చేయడానికి వేలాదిగా తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ధిక సహాయం అందజేత



**ప్రజా ప్రతినిధి/ వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన బూడిద నరసింహ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా సోమవారం,సమాచారం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యులకి,ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెలువర్తి గ్రామ ప్రజలు,యువత తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల బాలికల సంక్షేమ హాస్టల్లను జిల్లా కలెక్టర్ వెంటనే సందర్శించాలి

**-హాస్టల్ పర్యవేక్షణ లోపంగావ్యవహరిస్తున్న ఎస్.ఓ నీ వెంటనే సస్పెండ్ చేయాలి**
**-తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థినిలు -వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు**





**ప్రజా ప్రతినిధి/ వలిగొండ:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని లోతుకుంట పట్టణంలో ఉన్న ఆదర్శ పాఠశాల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఎస్ఎఫ్ఐ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వెంటనే వలిగొండ మోడల్ స్కూల్ హాస్టల్ ను సందర్శించి హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలన్నారు, అదేవిధంగా హాస్టల్ బాధ్యులుగా ఉన్న ఎస్ఓ తీవ్రమైన పర్యవేక్షణ లోపంగా వ్యవహరించడం వలన విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు ఎస్ ఓ హాస్టల్ కి రారు సమస్యలు వినరు హాస్టల్లో గ్లిజరిన్ పని చేయక సంవత్సరం గడుస్తా ఉన్న విద్యార్థినిలు చల్లని వాటర్ తో ఉదయాన్నే తల స్థానాలు చేయడం వలన విద్యార్థులకి జలుబు జ్వరాలు వ్యాపించిన పట్టించుకునే వారే లేరన్నారు మరొకవైపు హాస్టల్లో బాత్రూంలకు డోర్లు సరిగా లేవు మరియు గ్రైండర్ పనిచేయక టిఫిన్లు పెట్టే పరిస్థితి లేదన్నారు వెంటనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్ఓపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టును భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బుగ్గ ఉదయ్ కుమార్ మైసోల్ల నరేందర్ సాయి వినయ్ వరుణ్ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# సిసీయస్ ఏసీపీగా భాధ్యతలు స్వీకరించిన యండి.సర్వర్



**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** ఖమ్మం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సీసీఎస్ ఏసీపీగా యండి.సర్వర్ సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. డీజీపీ కార్యాలయం హైదరాబాదు నుండి ఖమ్మం సీసీఎస్ కు బదిలీపై వచ్చారు.

# పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు లభిస్తుంది



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా** గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసి ఇటీవల రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డులు అందుకున్న అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్లిభద్రాచలం పోలీస్ స్టేషన్లో గంజాయి అక్రమ రవాణా కేసుల్లోని నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన సీఐ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్ లకు ఇటీవల రాష్ట్ర డీజిపి డా.జితేందర్ ఐపిఎస్ తమ కార్యాలయంలో రివార్డులను అందజేశారు.రివార్డులను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సోమవారం రోజు తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.2023 సంవత్సరంలో ప్రభుత్వం నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ భద్రాచలం పోలీస్ స్టేషన్లో పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేవిధంగా కృషి చేసిన ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుదీర్ లను ఈ రోజు జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ,నిబద్ధతతో పోలిస్ శాఖలో పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు త్వరగా పరిష్కరించాలి





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్ లు ఖమ్మంప్రజావాణి అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన కూచిపూడి సన తన ఇల్లు వరదల్లో కొట్టుకొని పోయిందని, తన పేరు సెకండ్ లిస్టులో సీరియల్ నెంబర్ 81 లో ఉన్నదని, తనకు ఇంతవరకు ఎటువంటి సహాయం రాలేదని, తనకు సాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయి గూడెంకు చెందిన కట్ల రమాదేవి తనకు ప్రభుత్వ ఆసుపత్రిలో మూడవ కాన్పు జరిగిందని, బాబుకు బర్త్ సర్టిఫికెట్ జారీ చేయడం లేదని, దీని గురించి చాలా రోజులుగా కార్యాలయాల చుట్టూ తిరుగు తున్నామని బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారి, ఖమ్మంకు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.
వేంసూరు మండలం కొత్త చౌడవరం గ్రామానికి చెందిన జి.శ్రీను తనకు దివ్యాంగుల కోటాలో చిన్న ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.కొణిజర్ల మండల కేంద్రానికి చెందిన కొర్లపాటి ధనమ్మ తనకు ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేర చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వైద్యులపై టీజీఎంసి కొరడా


**వేములవాడ సిరిసిల్ల నకిలీ వైద్యుల క్లినిక్స్ పై టీజీఎంసీ బృందం తనిఖీలు**



**మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల తేదీ, 25, నవంబర్** తెలంగాణా వైద్య మండలి చైర్మన్ డా మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ లాలయ్య ఆదేశాల మేరకు సభ్యులు డాక్టర్ బండారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ని యాంటీ క్వేకరి బృందం పలు నకిలీ వైద్యుల సెంటర్స్ పై తనిఖీ లు నిర్వహించారు.ఈ తనిఖీలలో సిరిసిల్లలోని గాంధీ గోపాలరావు నగర్ కి చెందిన బాబా క్లినిక్ నిర్వహిస్తున్న మాదాసు లక్ష్మణ్, పోతుగల్ రోడ్డు ముస్తాబాద్ లోని ముక్తార్ హాస్పిటల్ నిర్వహిస్తున్న ఆర్ఎంపి ముక్తర్ మరియు వేములవాడ లోని గాంధీ నగర్ కి చెందిన అశ్విని క్లినిక్ నిర్వహిస్తున్న బెజ్జంకి రవీందర్..విచ్చలవిడిగా యాంటీబయాటిక్ ఇంజక్షన్లు ఇస్తున్నట్లు గుర్తించారు.వీరి వద్ద హేతు బద్ధత లేకుండా రోగులకు ఇచ్చిన యాంటీబయాటిక్ ఇంజక్షన్లు వందల సంఖ్యలలో బయటపడ్డాయి. ఆసుపత్రి రిజిస్ట్రేషన్ లేకుండా ఆధునిక వైద్యం చేయడానికి కనీస విద్య అర్హత లేకుండా కొంతమంది పదవ తరగతి మాత్రమే చదివి ఐదు నుంచి పది బెడ్స్ వేసి ఇన్ పేషెంట్ వైద్యం కూడా చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది పలు నకిలీ వైద్యులు అల్లోపతి వైద్యం చేస్తూ పట్టుబడ్డారు. పలు సెంటర్స్ ఓపెన్ చేసి అర్హత లేకుండా వైద్యం చేస్తున్నారని వెలుగులోకి వచ్చింది. తనిఖీలలో విచ్చలవిడిగా ఆంటిబయోటిక్స్, స్టెరోయిడ్స్ ఇస్తునట్టు గుర్తించి తగు ఆధారాలు సేకరించారు. ఎన్ ఎం సి చట్టం 34,54 ప్రకారం వీరిపై కేసు నమోదు చేయనున్నారు. ఎన్ఎంసి చట్టం ప్రకారం విద్యార్హత లేకున్నా అల్లోపతి వైద్యం చేసినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారు. ఇలాంటి నకిలీ వైద్యులపై ఇప్పటివరకు 300 నమోదయినాయి. త్వరలో కోర్టులో హాజరు పరిచి చట్టపరంగా శిక్షించబడతారు అని టీజీఎంసీ మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ పేర్కొన్నారు చట్ట ప్రకారం అర్హత లేని వ్యక్తులకు ట్రైనింగ్ ఇవ్వడం, ప్రాక్టీస్ చేయడం చట్ట విరుద్ధ%శీ% అని గతం లో కూడా దేశం లో ఎక్కడ లేని విధంగా పలు సార్లు జి.ఓ లు ఇవ్వగా కోర్టు లు ఆ జి.ఓ లను రద్దు చేసిందని గుర్తు చేసారు.ఈ తనిఖీలలో టీజీఎంసీ మెంబర్ డాక్టర్ బండారి రాజకుమార్, భరత్ సహా ఆంటీ క్వాకరీ బృందం మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. త్వరలో వీరందరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠినంగా శిక్షించబడతారని తెలంగాణ వైద్య మండలి 30 బృందాలు రాష్ట్రమంతట ప్రతి జిల్లాలలో, ప్రతి గ్రామంలో ఈ తనిఖీలు ఇలాగే కొనసాగుతాయి అని పరిమితి మించి వైద్యం చేసినట్టు గాని గుర్తిస్తే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినందుకు కఠినంగా శిక్షించడంలో ఉపేక్షించేది లేదని టీజీఎంసి మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ హెచ్చరించారు.

# బాధితులకు సత్వర న్యాయం

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 21 ఫిర్యాదులు స్వీకరణ.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,**



**మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల తేదీ 25 నవంబర్** ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు.
భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే 25 మంది ఆర్జీదారులు



**మన ప్రజా ప్రతినిధి నల్గొండ జిల్లా** ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారున్ని అభినందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



**మన ప్రజా ప్రతినిధి నల్గొండ జిల్లా** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి 50కేజీ ల విభాగం బాలుర వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో బ్రాంజ్ మెడల్ మెడల్ సాధించిన నల్గొండ పట్టణంలోని డైట్ స్కూల్ విద్యార్థి షేక్ జునైద్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి గారు అభినందించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి దగ్గుబాటి విమల, వ్యాయామ ఉపాధ్యాయులు మమ్మద్ అశ్రప్, మమ్మద్ నాజిం తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు పెంచాలి: PSCWU రాష్ట్ర నాయకులు పుల్లయ్య, శరత్




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 25.** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం లేదా హెచ్పిసి వేతనం, లేదా జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు పెంచాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (పిఎస్ సి డబ్ల్యూ యు ) (టీ యు సి ఐ అనుబంధం) రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య, అమర్లపూడి శరత్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. సోమవారం సత్తుపల్లి కిష్టారం ఓపెన్ కాస్ట్ లో కాంట్రాక్ట్ కార్మికులకు కరపత్రాలు పంచుతూ వేతనాల పెంచాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహు పరిశ్రమల 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు 56 డిపార్ట్ మెంట్లో పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థ బొగ్గు పరిశ్రమలో కార్మిక చట్టాలు అమలు చేయకుండా కార్మికుల శ్రమను యాదేచ్ఛ గా దోచుకుంటున్నారని, ఒక పర్మినెంట్ కార్మికు ఇచ్చే జీవితంలో పదిమంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని తద్వారా సింగరేణి లాభాలు వస్తున్నాయని వారు అన్నారు, ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని చట్టబద్ధంగా రావాల్సిన సెలవులు,పండగ జాతీయ పండుగ సెలవులు అమలుకు నోచుకోవటం లేదని , కాంట్రాక్ట్ కార్మికులకు ఏదో కారణం చేత ఆప్సెంట్ అవుతే పెనాల్టీ వేసి కార్మికుల దగ్గర ముక్కు పిండి కాంట్రాక్టర్లు డబ్బులు వసూలు చేస్తున్నారని దీనిని వెంటనే రద్దు చేయాలని వారు కోరారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం హైపర్ కమిటీ వేతనాలు లేదా జీవనం 22 గెజిట్ చేసి వేతనాలు పెంచాలని, బెల్ట్ క్లింగ్ కార్మికులకు సెమి స్కేల్ వేతనాలు ఇవ్వాలని, నర్సరీ కార్మికులకు కనీస వేతనాలతో పాటు సీఎం పిఎఫ్ వైద్యం బోనస్ తదితర చట్టబద్ధహక్కులు కల్పించాలని, లాభన వాటాలో 5000 రూపాయలు సోలార్ కార్మికులకు, డిపార్ట్ మెంట్ ట్లో కూడా మిగిలిపోయిన కార్మికులకు లాభాల వాడ చెల్లించాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, ప్రసాద్, సురేష్, వివెంకటేశ్వర్లు, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయండి

**– జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయండి**
**– వ్యవసాయ కార్మిక సంఘం నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి..**



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )** ఈనెల 26వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో వామపక్ష రైతు సంఘాలు, పట్టణ మరియు గ్రామీణ కార్మిక సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు ఆయన నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు,,కార్మిక,, ప్రజావ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నదని అందుకని ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు యావత్ ప్రజానీకం ఉద్యమాలకు సన్నద్ధం కావాలని అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వాల చెవికిఎక్కడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పోరేటైజేషన్ చేయడానికి తీసుకున్న డిజిటల్ వ్యవసాయ మిషను జాతీయ సహకార విధానములో భాగంగా ఐసిఏఆర్ కార్పొరేట్ కంపెనీలతో జరిగిన వ్యవసాయ పరిశోధనల ఒప్పందాలను రద్దు చేయాలని గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సంవత్సరానికి రెండు వందల రోజులు అమలు చేయాలని రోజుకు 700 రూపాయల వేతనం ఇవ్వాలని పెండింగ్ బకాయిలు చెల్లించాలని పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ పథకాన్ని విస్తరింప చేయాలని వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సద్దల నాగరాజు వీరస్వామిఉన్నారు

## వైసిపి పాత వాలంటీర్లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు....



మనప్రజాప్రతినిధి// కొందరు గ్రామ వాలంటీర్లు గత ప్రభుత్వానికి విధేయులుగా నేటికీ వ్యవహరిస్తూ ప్రస్తుత కుటమి ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలు విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు వైకాపా నాయకులు చేతిలో కీలుబొమ్మలా వ్యవహరిస్తూ మహిళలను మోసాలు గురి చేస్తున్నారని రేణిగుంట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా పలువురు నాయకులు తీవ్ర స్థాయిలో ఖండిస్తున్నారు. పలువురు టిడిపి నాయకులు ఫిర్యాదులు అందడంతో స్పందించిన రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకం సంబంధించి ఎటువంటి అధికారిక ఆదేశాలు ఇవ్వలేదు కనుక మహిళలు అందరూ కొందరు పూర్వ వాలంటీర్లు అసత్య మాటలు నమ్మకండి అని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఏదేమైనాప్పటికీ ప్రభుత్వం మించి వచ్చే ప్రతి పథకానికి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు మహిళలకు ముందస్తు సమాచారం అందిస్తారని తెలిపారు. కొందరు పూర్వ వాలంటీర్లు చేసే ఈ అసత్య అనధికారి కార్యక్రమాలకు ప్రజలు ఎవరు నమ్మి మోసపోకండి అని తెలిపారు.

# ఎన్ సి సి దినోత్సవాన్నీ ఘనంగా జరుపుకున్నారు





**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట,** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ సిద్ధిపేట ఎన్ సి సి యూనిట్ ఆధ్వర్యంలో
ఈ రోజు కళాశాలలో 76వ ఎన్ సి సి దినోత్సవాన్నీ ఘనంగా జరుపుకున్నారు.ఎన్ సి సి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ చివరి ఆదివారం జరుపుకుంటారు.ఈ సందర్భంగా ఎన్ సి సి క్యాడెట్లు జాతీయ గీతం మరియు ఎన్ సి సి గీతాలను ఆలపించారు. కవాతు కూడా నిర్వహించారు.ఎన్ సి సి తరపున రిపబ్లిక్ డే పరేడ్, జాతీయ సమగ్రతా శిబిరం, జాతీయ ట్రెక్కింగ్ శిబిరం, ప్రాథమిక పారా కోర్సు వంటి వివిధ జాతీయ స్థాయి క్యాంపులలో ఉత్తమ ప్రతిభ చూపిన ఎన్ సి సి క్యాడెట్లందరికి మోమెంటోలు ఇవ్వడం జరిగింది.అదేవిదంగా ఎన్ సీసీ క్యాడెట్లు కాలేజీ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.ఎన్ సి సి క్యాడెట్లు చక్కటి క్రమశిక్షణతో ఎన్ సీసీ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది.
ఈ సందర్భంగా ఎన్ సి సి క్యాడెట్లకు కళాశాల ఎన్ సి సి కేర్ టేకర్ బి.కృష్ణయ్య అరటిపండ్లు మరియు స్వీట్లు పంచారు.
9 తెలంగాణ బెటాలియన్ కరీంనగర్ లో భాగమైన కళాశాల ఎన్ సి సి యూనిట్ క్యాడెట్లు ఐక్యత మరియు క్రమశిక్షణకి మారు పేరని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సునీత కొనియాడారు.

# సోమవారం సీపీఎం డివిజన్ 13 వ మహాసభలు!

**చలమాల విఠల్ రావు (సీపీఎం జిల్లా కమిటి సభ్యులు)**

**పాల్గొననున్న రాష్ట్ర,జిల్లా నేతలు! ప్రజా సమస్యలే ఎజెండాగా తీర్మానాలు!**



**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 25.** సత్తుపల్లి నియోజకవర్గంలో పోడు భూముల పోరాటాలకు పుట్టినిల్లు,నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ప్రభుత్వం ఆగడాలపై పోరు చేసిన,వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అమరజీవి చలమాల సూర్యనారాయణ నడయాడిన పోరుభూమి అయిన పెనుబల్లి మండలంలో గల వి.ఏమ్. బంజర పట్టణంలోని సత్తుపల్లి – ఖమ్మం ప్రధాన రహదారి పక్కనే గల సప్తపది పంక్షన్ హాలులో నేడు అనగా నవంబర్ 26 న సీపీఎం సత్తుపల్లి డివిజన్ 13 వ మహాసభ జరుగుతుందని నియోజకవర్గంలో గల సత్తుపల్లి,వేంసూరు,పెనుబల్లి,కల్లూరు,తల్లాడ మండలాలకు చెందిన పార్టీ ప్రతినిధుల%శీ%దరు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు వేంసూరు లోని యర్రా రామయ్య భవనంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో సోమవారం పిలుపునిచ్చారు.డివిజన్ మహాసభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,రాష్ట్ర కమిటి సభ్యురాలు మాచర్ల భారతి,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు,జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, మోరంపూడి పాండు రంగారావు,జాజిరి శ్రీనివాస్ లు పాల్గొంటారని విఠల్ తెలిపారు.నియోజకవర్గంలో అపరిష్కృతంగా నెలకొని ఉన్న పలు ప్రజా సమస్యలైన సత్తుపల్లి నుండి ప్రజా రవాణా కోసం రైళ్లు ప్రారంభం చేయాలని,సాగునీరు,పోడు సాగుదారులకు పట్టాలు,ఆటో,టాక్సీ,భవన నిర్మాణ కార్మికుల అడ్డాలకు స్థలాల కేటాయింపు,నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకోసం,సింగరేణి సేఫ్ నిధులతో అభివృద్ధి,నియోజకవర్గ నిరుద్యోగులకు,భూ నిర్వాసితులకు సింగరేణిలో కొలువుల కల్పన,2013 నూతన భూసేకరణ చట్టం ప్రకారం గ్రీన్ ఫీల్డ్,సింగరేణి భూ నిర్వాసితులకు నష్ట పరిహారం కోసం,ప్రతి మండలంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం తదితర ప్రజా సమస్యలే ఎజెండాగా మహాసభలలో తీర్మానాలు చేయనున్నామని చలమాల స్పష్టం చేశారు. ఈ సమావేశంలో:– సీపీఎం మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు,కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్,అర్వపల్లి వెంకటేశ్వరరావు,డంకర శ్రీను, మోరంపూడి వెంకటేశ్వరరావు,కొత్తా అప్పారావు,సీనియర్ సభ్యులు అర్వపల్లి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలపై ప్రజా పాలన కళాయాత్ర



**మనప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 25 నవంబర్** ప్రజాపాలన కళా యాత్రతెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర తేది 19-11-2024 నుండి 07-12-2024 వరకు 19 రోజులు చేపట్టిన కళా యాత్ర సోమవారం రోజుఇల్లంతకుంట మండల కేంద్రం, అనంతారం, పెద్దలింగాపూర్ గ్రామాల్లో లో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుంది. గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచారు.రైతులకు ఎకకాలంలో 2 లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చారు.మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం ప్రోత్సహించింది. నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణి%శీ%చాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణి%శీ%చాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం చేశారు.ప్రభుత్వం ఏర్పడిన మొదటి స%శీ%వత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం,గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య,కిన్నెర శ్రీలత,అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన నర్సింగ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 25-11-2024,** ద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని నార్సింగ్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ తెలిపారు. మెదక్ పట్టణంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో నార్సింగి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు కనబరిచిన ఉత్తమ ప్రతిభ సంతోషాదాయకమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 21 వసతి గృహాల విద్యార్థులకు ఆదివారం మెదక్ పట్టణంలో ఈ క్రీడా పోటీలు నిర్వహించారు. వాలీబాల్, రన్నింగ్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం నిలిచారు. విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ అభినందించారు. ఉత్తమ శిక్షణ అందించిన పిడి అశోక్ కుమార్ కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ముందు ముందు మరిన్ని విజయాలు అందుకోవాలని సూచించారు. అభినందన కార్యక్రమంలో పూర్ణచంద్రరావు, రామకృష్ణ, వెంకటేశం, ప్రసాద్, లలిత, స్వామి, కిషన్, పుష్పలత, మాధవి, సంతోష్ పాల్గొన్నారు

# కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని సిపిఓ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్

**సిపివో కార్యాలయాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు.**
**షార్ట్ సర్క్యూట్ పై విచారణకు ట్రాన్సుకో,అగ్నిమాపక శాఖలను ఆదేశించిన కలెక్టర్.**
**కలెక్టరేట్ లోని అన్ని శాఖల కార్యాలయాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలను తనిఖీ చేయాలని ఆదేశం**



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 25-11-2024,:** సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో ఉన్న సిపిఓ కార్యాలయంలో సోమవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఘటనకు సంబందించిన వివరాలు సంబంధిత శాఖ ఉద్యో గులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు వివరించారు.పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ట్రాన్సుకో,అగ్నిమాపక శాఖ లను ఆదేశించారు.ఘటనకు సంబంధించి అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను సేకరించి, షార్ట్ సర్క్యూట్ వెనుక ఉన్న కారణాలను ఖచ్చితంగా నిర్ధారించాలని ట్రాన్స్కో, అగ్నిమాపక శాఖ కు సూచించారు. కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయాల భద్రతా ప్రమాణాలనుపునఃసమీక్షించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల కార్యాలయాల్లో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా అనేది పరిశీలించాలని ఇలాంటి సంఘటనలు కలెక్టరేట్లో పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలనిఆయాశాఖలఅధికారులనుకలెక్టర్ ఆదేశించారు.

## తల్లి చెంతకు పిల్లలను అప్పగించిన అలిపిరి పోలీసులు




**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా.**
తల్లి చెంతకు పిల్లలను అప్పగించిన అలిపిరి పోలీసులు
భర్త, అమ్మా, నాన్నల వల్ల నాకు,పిల్లలకు ప్రాణహాని
విడాకుల కేసును తప్పుదోవ పట్టించడానికి అక్రమ సంబంధం
తిరుపతి వినాయక నగర్ టీటీడీ కోటర్స్ లో నాగవర్ధిని టీటీడీ కాంట్రాక్టు ఉద్యోగి గతమూడు సంవత్సరాలుగా భర్తకి దూరంగా తన పిల్లలతో టీటీడీ క్వార్టర్స్ జీవిస్తూ ఉంది.నాగవర్ధిని కి లచ్చిరాం అను అతనితో వివాహం జరిగి వీరు ఇరువురికి ఇద్దరు పిల్లలు సంతానం. భర్త లచ్చిరాం నాగవర్ధనికి తెలియకుండా హైదరాబాద్ కు చెందిన శాంతి అనే యువతని హరాస్మెంట్ చేస్తున్నాడు అంటూ హైదరాబాదులో పలు కేసులు కూడా నమోదు అయినాయి .. ఈ విషయమై నాగవర్ధిని, లచ్చిరామును ఇదేంటి నాకు అన్యాయం చేసావు అంటూ నిలదీయడంతో అసలు బండారం బయటపడింది, మీరు ఇరువురి మధ్య తరచుగా ఈ విషయమై గొడవలు జరుగుతుండగా ఇద్దరు విడిపోవాలని నిర్ణయించుకొని విడాకులకు అప్లై చేసుకున్నారు. ఈ కేసు గత మూడున్నర సంవత్సరాలుగా కోర్టులో జరుగుతూ ఉంది, ఇప్పుడు ఈ కేసు హీరింగ్ కు నెక్స్ట్ మంత్ రావడంతో, లచ్చిరాం నాగవర్ధిని అమ్మానాన్నలకు లేనిపోని ఆశలు కలిగించి నీ బిడ్డను నేను బాగా చూసుకుంటానని నమ్మ పలికి,అక్రమ సంబంధాలు అంటగడుతున్నారు, ఎలాగైనా ఈ కేసును తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. అందులో భాగంగా నాగవర్ధిని భర్త .. అత్త,మామలతో కలిసి టీటీడీ క్వార్టర్స్ లో ఉన్న ఇంటికి వచ్చి నాగవర్ధనీ ని కొట్టి,బలవంతంగా
బిడ్డలను తల్లి నుంచి తీసుకువెళ్లిపోయారు ఈ విషయమై నాగవర్ధిని అలిపిరి పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా పోలీస్ వారు వెంటనే స్పందించి పిల్లలను తల్లి దగ్గరకు అప్పగించారు.సదరు బాధితురాలు 25 వ తారీఖున మీడియా ముందుకు వచ్చి .. భర్త లచ్చీరం, అమ్మ, నాన్నల నుంచి నాకు, పిల్లలకు ప్రాణహాని ఉంది... అంతేకాకుండా నాకు అక్రమ సంబంధం అంటూ కడుతున్నారు... పోలీస్ వారు, మీడియా వారు దయచేసి నాకు వారి నుంచి రక్షణ కల్పించాలి అని విజ్ఞప్తి చేశారు.

## పింఛన్ రాక, పిల్లలు పట్టించుకోక, వైద్యానికి డబ్బులులేక ధాతల సహాయం కోసం ఆర్థింపు.



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 25.** అతను ఒకప్పుడు బాగా బ్రతికాడు,భార్య పిల్లల ను కూడా చాలా బాగా చూసుకున్నాడు, కానీ విధి ఆడిన వింత నాటకంలో అతను బల య్యాడు,ఖమ్మం జిల్లా, సత్తుపల్లి పట్టణానికి చెందిన పఠాన్ బషీర్ ఖాన్ గత సంవత్సర కాలంగా పక్షవాతం తో భాధపడుతున్నాడు బషీర్ ఖాన్ కు ముగ్గురు పిల్లలు పట్టించుకోకపోవడంతో అనాధగా మారాడు.ఏ ఆధరణ లేక ఒక ప్రక్క ప్రభుత్వ పింఛను రాక పక్షవాతం వ్యాధి చికిత్సకు డబ్బులులేక తీవ్రంగా భాధపడుతున్నాడు, దాతలెవరైనా స్పందించి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించాలని.స్వచ్ఛంద సంస్థలు లేదా దాతలెవరైనా స్పందించి ఫోన్ పే నెంబర్ రామకృష్ణ పున్నం 9703665717 కి సహాయం అందించాలని భాధితుడు బషీర్ దాతలను వేడుకుంటున్నాడు.